రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

QUICK TODAY TV తెలుగు 8125972476

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 241 | ఆదివారం | 07-06- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 241 | Sunday | 07-06- 2026 | Price: ₹3/- | Pages: 8




## వైట్ కాలర్‌కు ప్రత్యామ్నాయం.. బ్లూకలర్ జాబ్స్

**పరిస్థితులకు అనుగుణంగా యువత్ స్కిల్ అలవర్చుకోవాలి**

**జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు**

**డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టల్ ఏర్పాటు**

**ది హిందూ దినపత్రిక బెంగళూరులో నిర్వహించిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్**

**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా

మిగతా 2లో

# ధాన్యం కొనకుంటే మోదీ సంగతి తేలుస్తాం

**వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం**

**వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి**

**కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది**

**ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం**

**ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం**

**అభివృద్ధి నిరోధకంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు**


**కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి**





**రంగారెడ్డి, జూన్6(క్విక్ టుడే న్యూస్):** రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆరఆరఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆరఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా..

మిగతా 2లో



### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

## రాజీనామా చేయాల్సిందే

**నీట్ సహా ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్యత వహించాల్సిందే**

**సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్**

**జంతర్ మంతర్ వద్ద కదం తొక్కిన కాక్రోచ్ జనతా పార్టీ**

**ధర్నాలో పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్**

**న్యూఢిల్లీ, జూన్6:** నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన

మిగతా 2లో



## మహిళలకు స్త్రీ రైడ్

**55 మంది మహిళలకు డ్రైవర్లుగా శిక్షణ**

**ప్రత్యేకంగా స్త్రీల కోసం ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్**

**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** గిగ్ వర్కర్లలో ఇప్పుడు మహిళలు కూడా చేరబోతున్నారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో స్త్రీ రైడ్స్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. 55 మంది మహిళలకు డ్రైవింగ్ నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పుకొచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మవిశ్వాసం, సమాజంలో వారి భద్రతను పెంపొందించడమే ధ్యేయంగా తెలంగాణ పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విమెన్ సేఫ్టీ వింగ్, రాష్ట్ర రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును హైదరాబాద్‌లో

మిగతా 2లో

## నీట్ రీఎగ్జామ్ పేపర్ లీక్ పుకార్లు




**దుష్ప్రచారాలపై మండిపడ్డ ఎన్‌టీఏ**

**కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**న్యూఢిల్లీ, జూన్6:** నీట్ ` యజీ రీ`ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ వస్తోన్న ఆరోపణల్ని ఎన్‌టీఏ ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ 'ఎక్స' వేదికగా

మిగతా 2లో

### ఒక్కసారిగా చల్లబడిన

## వాతావరణం

**హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షా లు**

**ఉక్కపోత నుంచి ప్రజలకు ఉపశమనం**



**హైదరాబాద్,జూన6(ఆరఎనఎ):** హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ఇబ్బందిపడ్డ నగరవాసులకు భారీ వర్షం ఉపశమనం కలిగించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే ఖైరతాబాద్, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్

మిగతా 2లో



## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లాకు 14 రోజుల రిమాండ్

**గండిపేట భూకబ్జా కేసులో ఉప్పరపల్లి కోర్టు ఆదేశాలు**

**చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** గండిపేట భూకబ్జా కేసులో అరెస్టైన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు

మిగతా 2లో

### సహారా ఎడారిలో

## మృత్యు ఘోష

**ఆగిపోయిన ప్రయాణికుల ట్రక్కు**


**మరమ్మతు చేసినా ఫలించని ప్రయత్నం**

**నీళ్లు లేక 49మంది మృత్యువాత**



**సహారా, జూన్6:** పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు

మిగతా 2లో



### ముందస్తు చర్యలకు

## సిద్ధంగా ఉండండి

**వర్షా కాలం సమీపిస్తున్నందున అప్రమత్తంగా ఉండండి**

**ధాన్యం కొనుగోళ్లు, సీఎం పర్యటనలపై జాగ్రత్తలు పాటించండి**

**కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ ఆదేశాలు**

**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి

మిగతా 2లో

## మద్యం మరింత ప్రియం!

**ధరలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధం**

**ఒక్కో బాటిల్‌పై రూ.80 నుంచి 100 పెంచనున్నట్లు ప్రచారం**

**లిక్కర్ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం సానుకూలం**

**ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం**



4

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 7 జూన్ 2026 | quicktodaynews.com



తరువాయి పేజీ..



## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్చలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డిలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదవి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను చేత్తో పట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటు న్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలకు ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దుతగా నిలిచారు.

## ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ఉప్పల్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట, శంషాబాద్, రాజేంద్రనగర్, గోల్కొండ ప్రాంతాల్లో కూడా వర్షం కురవడంతో నగరమంతా తడిసిముద్దయ్యింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, పంజాగుట్ట, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు. ఇక వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో మరికొన్ని గంటల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, నీటిమునిగిన రహదారులపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు, వర్షంతో నగరంలో ఉష్ణోగ్రతలు తగ్గి ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. హైదరాబాద్‌లో కురిసిన ఈ వర్షం వేసవి వేడిమి నుంచి నగరవాసులకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లాకు 14 రోజుల రిమాండ్

ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఈ కేసు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, భూకబ్జా కేసులో నిందితుడిగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడిని సైబరాబాద్ పోలీసులు తమిళనాడులోని కాంచీపురంలో అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా స్టేట్‌మెంట్ నమోదు చేసిన అధికారులు, ఆ తర్వాత న్యాయమOర్తి ఎదుట హాజరుపరిచారు. బొల్లా బ్రహ్మనాయుడిని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారనే సమాచారం అందడంతో వైసీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా పోలీస్ స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించ లేదు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి బొల్లా బ్రహ్మనాయుడిని కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వాదనలు విన్న కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం చంచల్‌గూడా జైలుకు పంపించారు. గండిపేట భూకబ్జా కేసులో ఇప్పటికే ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య ఆరుకు చేరాయి. ఈ కేసులో మరికొంతమందిని కూడా విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భూకబ్జాకు సంబంధించిన పలు కోణాల్లో సైబరాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. భూముల ఆక్రమణ, పత్రాల వ్యవహారం, సంబంధిత వ్యక్తుల పాత్ర వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా మరిన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ధాన్యం కొనకుంటే మోదీ సంగతి తేలుస్తాం




మOసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆరఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు.ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హావిO ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆరఆరఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు.



## మహిళలకు స్త్రీ రైడ్

డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. మహిళలు రవాణా, డెలివరీ రంగాల్లో స్వయం ఉపాధి సాధించేలా ప్రోత్సహించేందుకు ఈ`బైక్స్, ఈ`ఆటోలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తొలి విడతలో 55 మంది మహిళలకు స్త్రీ రైడర్లుగా అవకాశం కల్పించారు. అంబర్‌పేట పోలీస్ లైన్స్‌లో వీరికి టూ వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చారు. 55 మంది మహిళలకు ఈమేరకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు సురక్షిత రవాణా సేవలు అందించేలా ఈ కార్యక్రమం చేపట్టారు. జొమాటో, స్విగ్గీ తరహా డెలివరీ సేవల్లో మహిళల భాగస్వామ్యంపై డీజీపీ హర్షం వ్యక్తం చేశారు. నాలుగు నెలల్లో మహిళా రైడర్ల సంఖ్యను మOడింతలు పెంచాలన్నారు. మహిళల ఉపాధి, సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు గిగ్ వర్క్‌లో పురుషులు ఉండేవారని, ఇప్పటినుంచి మహిళలు కూడా రాబోతున్నారని తెలిపారు. ప్రజాపాలన ` ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిత సాధించాలని ఆనంద్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చరిత్రలో లా అండ్ ఆర్డర్ పోలీసుస్టేషన్‌కు.. మహిళా ఎస్‌హెచ్‌వో లేరని డీజీపీ ఆనంద్ వివరించారు. తాను హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళా ఇన్‌స్పెక్టర్లను ఎస్‌హెచ్‌వోలుగా నియమించానని ప్రస్తావించారు. ఇప్పుడు 55 మంది మహిళలు ప్యాసింజర్ రవాణా సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో తెలంగాణ అంతటా లాజిస్టిక్, కార్గో, డెలివరీ సర్వీసెస్‌లో మహిళా డ్రైవర్లకు అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. దేశ జీడీపీ పెరగాలంటే మహిళలు కూడా ధైర్యంగా బయటకు వచ్చి పని చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండండి

జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

## వైట్ కాలర్‌కు ప్రత్యామ్నాయం.. బ్లూకలర్ జాబ్స్

వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు. జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ విOడియా పీపుల్స్‌ను కూడా విOడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు. తాను కొద్ది మంది జర్నలిస్టులతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు. పేదలు చెరువు పరిసరాలు ఆక్రమించుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను అక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు. ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## నీట్ రీఎగ్జామ్ పేపర్ లీక్ పుకార్లు

ఓ పోస్టు పెట్టింది. విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే లక్ష్యంతోనే ప్రశ్నపత్రం లీక్, అడ్వాన్స్ యాక్సెస్ లేదా విక్రయం జరిగిందంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు తాము గుర్తించినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. ఈ `లకెయిమ్‌లన్నీ పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. నీట్‌ను పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. అభ్యంతరకర ఛానళ్లు, ఖాతాల్లో కంటెంట్‌ను గుర్తించి.. వాటిని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకొనేందుకు ఆయా ఎ`లాట్‌ఫాంలు, సైబర్ క్రైమ్ అధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపింది. ఇలాంటి మోసపూరిత కంటెంట్‌ను సృష్టించి.. ప్రచారం చేయడం, ఇతరులకు ఫార్వార్డ్ చేయడం ద్వారా విద్యార్థుల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం తీవ్రమైన నేరమని హెచ్చరిస్తూ.. దీనిపై అధికారికంగా ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొంది. ఇలాంటి కంటెంట్‌ను ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. బయట వచ్చే ఊహాగానాలను నమ్మొద్దని, ఎన్‌టీఏ వెర్గి□డ్ ఛానల్స్‌లో వచ్చిన సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరింది. దేశ వ్యాప్తంగా మే 3న నీట్ పరీక్ష జరగ్గా.. ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం సృష్టించిన విషయం తెలిసిందే.

## సహారా ఎడారిలో మృత్యు ఘోష

కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు. చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 7 జూన్ 2026

quicktodaynews.com





## రాజ్యసభకు లింగమనేని నామినేషన్

**కూటమి ఎమ్మెల్యేలు మద్దతుగా హాజరు**

**స్వగ్రామంలో రమేశ్‌కు మద్దతుగా సంబరాలు**

**అమరావతి, జూన్6(క్విక్ టుడే న్యూస్):**
రాజ్యసభ అభ్యర్థిగా జనసేన తరపున లింగమనేని రమేష్ అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. రమేష్ నామినేషన్ పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు తెదేపా ఎమ్మెల్యేలు, ఒక భాజపా ఎమ్మెల్యే సంతకాలు చేశారు. రమేష్ వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకర్, వంశీకృష్ణ శ్రీనివాస్, దేవ వరప్రసాద్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కాగిత కృష్ణ ప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ఎన్ ఈశ్వర రావు (బీజేపీ) వెళ్లారు. జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. రమేశ్ నామినేషన్‌ను 10 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రతిపాదించారు. రమేష్ నామినేషన్‌పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. లింగమనేని వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు వెళ్లారు. జనసేన అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసినట్లు రమేశ్ తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరిచిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లింగమనేని రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నిక అయ్యాక అందరితో మరోసారి మాట్లాడుతానని రమేశ్ వెల్లడించారు. ఇదిలావుంటే లింగమనేని రమేశ్ రాజ్యసభకు ఎంపికవడంపై స్వగ్రామం మొవ్వ మండలం పెద్ద ముత్తెవిలో సంబరాలు అంబరాన్నంటాయి.

## ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం

**అకాల్ తఖ్త్ వద్ద ఖలిస్తాన్ అనుకూల నినాదాలు**

**చండీఘడ్, జూన్6:**
పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న ప్రముఖ సిక్కు మత కేంద్రం అకాల్ తఖ్త్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు వినిపించాయి. సిక్కు మిలిటెంట్ నాయకుడు జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలే పోస్టర్లు వెలిశాయి. జూన్ 6, 1984న భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ బ్లూ స్టార్‌లో భింద్రన్‌వాలే మరణించారు.ప్రతి ఏటా జూన్ 6వ తేదీన సిక్కు సమాజంలోని కొన్ని వర్గాలు 'ఘల్లూఘారా దివస'గా పాటిస్తాయి. ఈ ఏడాది కూడా భింద్రన్ వాలేను స్మరించుకుంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పంజాబ్ పోలీసులు అమృత్‌సర్, దాని పరిసర ప్రాంతాలలో విస్తృతమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల ప్రత్యేక డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ సిన్హా జూన్ 4న జిల్లాలో పర్యటించి, బలగాల మోహరింపును సవిÖక్షించారు. దాదాపు 4,000 మంది పోలీసు సిబ్బందిని రక్షణ కార్యక్రమాల్లో భాగం చేశారు. కాగా, భింద్రన్‌వాలేను సిక్కు సమాజంలోని కొంతమంది అమరవీరుడిగా భావిస్తే, మరికొందరు ఆయనను పంజాబ్‌లో తీవ్రవాద ఉద్యమానికి ప్రతీకగా చూస్తారు.

## కరీంనగర్‌లో కూలిన లిఫ్ట్

**ఎమ్మెల్యే కవ్వంపల్లికి తప్పిన ప్రాణాపాయం**

**కరీంనగర్, జూన్6(క్విక్ టుడే న్యూస్):**
మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పెను ప్రమాదం తప్పింది. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు కరీంనగర్‌కు ఎమ్మెల్యే వెళ్లారు. అయితే, కెమిస్ట్ భవన్ రెండో అంతస్తు నుంచి దిగుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక కారణాల వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా రెండో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు పడిపోయింది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు లిఫ్ట్‌లో మరో ఆరుగురు ఉన్నారు. ఏం జరుగుతుందో అర్థం కాక వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, ఎమ్మెల్యే కవ్వంపల్లి లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారని తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, ఆయన అభిమానులు ఆందోళన చెందారు.

## పోలీసులకు లొంగిపోయిన సీఐ చినమల్లయ్య

**పల్నాడు, జూన్6(క్విక్ టుడే న్యూస్):**
అత్యాచారం కేసులో గత కొన్ని వారాలుగా పరారీలో ఉన్న సీఐ చినమల్లయ్య ఎట్టకేలకు శనివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో వినుకొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అధికారుల ముందు లొంగిపోయారు. తనపై సీఐ చినమల్లయ్య అత్యాచారం చేశాడంటూ.. ఏప్రిల్ 29న ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన చినమల్లయ్య, పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటూనే ముందస్తు బెయిల్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే, ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను అటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతో పాటు, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా కొట్టివేయడంతో ఆయనకు చట్టపరంగా ఎలాంటి ఊరట లభించలేదు. అన్ని కోర్టుల్లోనూ పిటిషన్లు తిరస్కరణకు గురికావడంతో అరెస్ట్ తప్పదని భావించిన చినమల్లయ్య, చివరికి వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రస్తుతం ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## వశిష్ట గోదావరిలో పడి యువకుడు మృతి

**భీమవరం, జూన్6(క్విక్ టుడే న్యూస్):**
పశ్చిమగోదావరి జిల్లా వశిష్ట గోదావరి నదిలో స్నానానికి దిగి ఓ యువకుడు ప్రమాద వశాత్తు మృతి చెందాడు. విషాద సంఘటన ఆచంట మండలంలో చోటు చేసుకుంది. పిప్పర గ్రామానికి చెందిన జక్కంశెట్టి భానుప్రసాద్ (18) అనే యువకుడు వల్లూరు పంచాయతీ గెద్దాడవారిపాలెం లోని తన అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్నాడు. శుక్రవారం తన స్నేహితులతో కలిసి కరుగోరుమిల్లి పురస్కార రేవు వద్ద సరదాగా గోదావరిలో స్నానానికి దిగిన భానుప్రసాద్, అకస్మాత్తుగా కాలుజారి నీటిలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ్గaర్ సిబ్బంది గజఈత గాళ్లతో గాలించగా శుక్రవారం రాత్రికి భానుప్రసాద్ మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గతంలోనే మరణించగా, తల్లి ఉపాధి కోసం విదేశాల్లో ఉంటోంది. కంటికి రెప్పలా చూసుకుంటున్న మనవడు కళ్లముందే అనంతలోకాలకు వెళ్లిపోవడంతో అమ్మమ్మ, తాతయ్యలతో పాటు బంధువులు, స్నేహితుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఆచంట ఎస్సై కే. వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ పాలనలో పాలమూరుకు ద్రోహం

**తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టే కుట్ర**

**సాగునీటి సలహారుగా ఆంధ్రాప్రాంత వ్యక్తి**

**మీడియా సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**




**మహబూబ్‌నగర్, జూన్6(క్విక్ టుడే న్యూస్):**
కాంగ్రెస్ పాలనలో అన్ని జిల్లాల కంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్ కు జరిగిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆంధ్రా వ్యక్తిని సాగునీటి సలహాదారుగా పెట్టి తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏపీకి నీళ్లు తీసుకుపోయి పాలమÖరును ఎండబెడతారంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పాలమÖరు`రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిన్న మంత్రి, ముఖ్యమంత్రి మాటలకు ప్రజల నుంచి స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైనా చిల్లర మాటలను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని హితవుపలికారు. పాత చింతకాయ పచ్చడిలా రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని ఎద్దేవా చేశారు.మహబూబ్‌నగర్‌లో శనివారం ఉదయం మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి శ్రీనివాస్ గౌడ్ విÖడియాతో మాట్లాడుతూ.. సీఎం పర్యటన గురించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూశారని తెలిపారు. కానీ ఉమ్మడి జిల్లా ప్రజలకు సీఎం ఇచ్చింది ఏవిÖ లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చి కేసీఆర్ కట్టిన పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పరిశీలించిన వెళ్లారని తెలిపారు. కర్ణాటక జల దోపిడీకి మనం నిధులు ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును సీఎం ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. ఇప్పటికే జూరాలకు చుక్కనీరు వస్తలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులను పడావు పెడుతున్నదని విమర్శించారు. కర్ణాటకలో చర్చలు కొలిక్కి రాకుండానే బ్యారేజి కమ్ బరాజ్‌లపై ఎలా ఏరియల్ సర్వే చేశారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పాలమÖరు`రంగారెడ్డి ప్రాజెక్టుకు చంద్రబాబు ఎన్వోసీ ఇస్తే బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తానని అంటున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ జల హక్కులపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విÖరు తిరిగే రిజర్వాయర్లు కట్టింది కేసీఆర్ కాదా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమÖరు ప్రాజెక్టు నిర్మాణానికి తట్టెడు మట్టిని కూడా రేవంత్ ప్రభుత్వం తీయలేదని విమర్శించారు. పాలమÖరు`రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసింది 45 కిలో విÖటర్ల కాలువలు అని.. అందులో41 కిలోవిÖటర్ల కాలువలు బీఆరఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం రూ.33,500కోట్ల పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ చేసిందని చెప్పుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమÖరు`రంగారెడ్డి పనుల జాప్యానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆరఎస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

**ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం**

**హర్మూజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు**



**టెహ్రాన్, జూన్6:**
పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీర ప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది.
హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ విÖడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మÖతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్`అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లోని ఎక్కువ భాగాన్ని ఇజ్రాయెల్ ఇప్పటికే తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరవాలన్నా, శాశ్వత కాల్పుల విరమణ కుదరాలన్నా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగాలని ఇరాన్ పట్టుబడుతోంది.

## అన్నామలై బాటలో సుమతి వెంకటేశ్

**బిజెపికి రాజీనామా చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**చెన్నై, జూన్6:**



తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కే. అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లోనే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సుమతి వెంకటేష్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ విÖడియా వేదికగా ఒక సుదీర్ఘమైన భావోద్వేగ లేఖను పంచుకున్నారు. భారమైన హృదయంతో తప్పుకుంటున్నానని.. చాలా రోజులు ఆలోచించిన తర్వాతే తాను ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సుమతి వెంకటేష్ తెలిపారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ, పార్టీతో తన అనుబంధాన్ని ముగిస్తున్నానని ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఈ పార్టీలో పనిచేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని కూడా సుమతి అన్నారు. అయితే, పార్టీ వీడినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, జాతీయవాదం, దేశభక్తి సిద్ధాంతాలు తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని సుమతి వెంకటేష్ స్పష్టం చేశారు. తన పదవీ కాలంలో సహకరించిన జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లిన కె. అన్నామలై ఇటీవల పార్టీకి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వంశపారంపర్య రాజకీయాలు, వ్యక్తిగత ఆరాధనలకు దూరంగా, సాధారణ ప్రజల రాజకీయం తీసుకురావడమే లక్ష్యంగా తాను సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అన్నామలై దారిలోనే ఇప్పుడు మిగిలిన కీలక నేతలు కూడా నడుస్తుండటం తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఎదురెదురుగా ఢీకొన్న ట్రక్కులు**

**8మంది ప్రయాణికుల దుర్మరణం**




**చండీగఢ్, జూన్6:**
పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్`ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేందుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోవిÖ దేరాకు శనివారం ఉదయం ప్రయాణం మొదలుపెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్ వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సవిÖపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, బంధువుల మృతితో ప్రమాద స్థలం, ఆస్పత్రి ప్రాంగణంలో బాధితుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
EDITORIAL
ఎడిటోరియల్
QUICK TODAY
quicktodaynews.com
ఆదివారం 7 జూన్ 2026


## సంపాదకీయం

# ఆర్థిక కుంభకోణాలు, మోసాలకు అడ్డుకట్ట ఏదీ?

<

ఆర్థిక కుంభకోణాలు, మోసాలను పసిగట్టలేక పోతున్నారు. దేశంలో ఎవరు ఎలా దోచేస్తున్నారో గుర్తించడం లేదు. అధికారంలో ఉన్నవారిది ఒక ర కమైన దోపిడీ, ఆర్థికంగా ఉన్నవారిది మరో రకమైన దోపిడీ అన్నట్లుగా కాలం నడుస్తోంది. అధికారంలో ఉండి ఆర్థిక మోసాలకు పాల్పడ్డ వారిని ఏవిౖ చేయడం లేదు. వారు అక్రమాలకు పాల్పడ్డట్లు రుజువులున్నా బోను ఎక్కించడం లేదు. తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులపై నిఘా లేకుండా పోయింది. అజమాయిషీ లేదు. విచారణలు లేవు. తెలంగాణలో కాళేశ్వరం కథ కంచికి చేరింది. లక్షకోట్లు పెట్టి ఓ ప్రాజెక్ట్ కడితే అందులో అవతవకలు, ఆర్థిక మోసాలు జరిగాయన్న వారే దానిపై విచారణ జరిపించడం లేదు. ఇ` కార్ రేసులో నేరుగా విదేశీ సంస్థకు డబ్బులు చెల్లించినా కిమ్మనడం లేదు. ఎపిలో రుషికొండపై జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటే చర్యలు లేవు. మద్యం కుంభకోణానికి పాల్పడితే దిక్కులేదు. భూకుంభ కోణ్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటివారు దేశం బయటనే ఉన్నారు. వారిపై ఎలాంటి చర్యలు లేవు. దేశంలో కొందరు బ్యాంకులకు ఎగనామం వేస్తున్నా పట్టింపు లేదు. ఇవన్నీ కూడా ఇతరకుల ఆదర్శంగా నిలుస్తున్నాయని భావించాలి. తాజాగా రాజేష్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ (ఆరఇఎల్) భారీ ఆర్థిక అరాచకం దేశంలోనే కాదు అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్ని షేక్ చేస్తోంది. ఇలాంటి వారు మోసం చేస్తున్నా..గుర్తించలేక పోయారు. ఎలఐసి లాంటి సంస్థ ఇందులో పెట్టుబడులు పెట్టి ఇప్పుడు భారీగా నష్టపోయింది. ఆర్థిక మోసాలను ఎంత చాకచక్యంగా చక్కబెట్టవచ్చో 'లక్కీ భాస్కర' మౖవీలో చూపించారు. 1980లనాటి షేర్ల స్కామ్ కింగ్ పిన్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా షేర్ మార్కెట్‌ను ఎలా మోసం చేశడో గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొంటున్న పలువురు భారీ అక్రమాలకు బరితెగిస్తున్నారు. వారి చేతుల్లో ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారు. సహారా ఇండియా, అగ్రిగోల్డ్, లీఫిన్ ఇండియా లాంటి సంస్థలు కూడా ఎంతగా మోసం చేశాయో చూసాం. ఇటీవల నల్లగొండ, కర్నూలు జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసం బయటపడింది. అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదు. చిట్టీల పేరుతో గ్రామాలు మొదలు పట్టణ్యాల వరకు కోట్లల్లో మోసలు చేస్తూనే ఉన్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ప్రముఖ బంగారం, ఆభరణాల దిగ్గజం ఆరఇఎల్ తన వాస్తవ ఆదాయాన్ని రూ.15.15 లక్షల కోట్లు అధికంగా చూపించి, తన షేర్ వాల్యూను భారీగా పెంచుకొని, మదుపరులను, అలాగే ప్రభుత్వ వ్యవస్థలను మోసగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని సెక్యూర్టీస్ అండ్ ఎక్సేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబి విచారిస్తే తప్ప వెలుగులోకి రాలేదు. ఆరఇఎల్ స్కాం దేశ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా చెబుతున్నారు. ఇలాంటి స్కామే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యం కంపెనీలో జరిగింది. రూ.7,800 కోట్ల మేర కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో తేడా వచ్చింది. ఎక్కువ ఆదాయం చూపించి సత్యం కంపెనీ షేర్ విలువను పెంచుకుందని ఆరోపణలొచ్చాయి. ఈ కేసులో సత్యం కంపెనీ అధినేత రామలింగరాజుకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ ఆర్థిక మోసాలను ఆధారాలతో సహా 2003 జనవరిలో బయటపెట్టడం పెను సంచలనం అయింది. ఆదానీ గ్రూపు తమ షేర్ విలువను పెంచుకునేందుకు గ్రూపు ఆదాయాన్ని అధికంగా చూపించడంతోపాటు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్నది ప్రధాన అభియోగం. దాంతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం రూ.లక్షల కోట్ల మేర పతనమైంది. తూతూ మంత్రంగా సెబి దర్యాప్తు సాగింది. చివరికి అదానీ గ్రూపుపై 'హిండెన్‌బర్గ'వి ఆధారాల్లేని ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఉదారవాద ఆర్థిక విధానాలే ఆర్థిక స్కాంలకు మౖలం. ఓ సామాన్యుడు సెబీకి లేఖ రాయడం, అది విచరణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆరఇఎల్ కంపెనీ ప్రమోటర్, ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రాజేష్ మెహతాను సెక్యూర్టీస్ మార్కెట్ నుంచి తాత్కాలికంగా నిషేధించింది. ఆరఇఎల్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలుకానీ, నిఘా విభాగాలు కానీ గుర్తించలేకపోవడం వ్యవస్థీకృతంగా ఉన్న జాడ్యంగా చూడాలి. ఒక సాధారణ ఇన్వెస్టర్ 2025లో ఇ`మెయిల్‌లో చేసిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదిలింది. సెబి రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టినా, కంపెనీకి సంబంధించిన ఆడిట్ రిపోర్టులను చూపించమని పలు మార్లు నోటీసులిచ్చినా ఆరఇఎల్ యాజమాన్యం సహకరించలేదు. అందుకే సెబి ఆ సంస్థ స్కాంపై నివేదిక వెల్లడించాల్సి వచ్చింది. రార్పొరేట్ స్కాంలన్నింటిలో దండలో దారంలో కనిపించేది విదేశాల్లో ఆ సంస్థలు ఏర్పాటు చేసే అనుబంధ షెల్, సూట్‌కేస్ కంపెనీలు, వాటి ద్వారా ఈ దేశంలో అక్రమాలు. ఆరఇఎల్ కూడా అదే చేసింది. సిట్జర్లాండ్ నుంచి కథ నడిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫయినరీ 'వాల్కంబీ'ని 2015లో కొనుగోలు చేసింది. సంస్థ ఆదాయాన్ని రూ.వందల కోట్లను వేలు లక్షల కోట్లుగా తప్పుడు పద్ధతుల్లో చూపించింది. సంస్థ సి.ఎం.డి. రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాలకు సంస్థ నిధులను భారీగా నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. సంస్థలో కీలక స్థానాల్లో ఉన్న మరి కొంత మంది సైతం ఇదే పని చేశారు. ఈ కఠోర విషయాలను సెబినే వెల్లడించింది. కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ లోపభూయిష్టంగా ఉందని ఇప్పుడు గుర్తించడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరులో డొల్లతనానికి నిదర్శనం. ఇలాంటివి ఇంకా ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. బయటపడితే తప్ప తెలుసుకోలేం. ప్రజలు అనేక విధాలుగా ఇప్పుడు మోసపోతున్నారు. ఈ క్రమంలో పకడ్బందీ చర్యలతో ఆర్థిక మోసాలకు కళ్లెం వేయాలి. కేవలం సైబర్ మోసాలే కాకుండా ఇలాంటి బడా మోసాలపైనా దృష్టి సారించాలి.

# మద్యం మరింత ప్రియం!

**ధరలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధం**

**ఒక్కో బాటిల్‌పై రూ.80 నుంచి 100 పెంచనున్నట్లు ప్రచారం**

**లిక్కర్ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం సానుకూలం**

**ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం**



**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలను పెంచేసింది. ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఎట్టకేలకు శుక్రవారం నుంచి అమలులోకి తెచ్చింది. మరో వారం పదిరోజుల్లో మద్యం ధరలు కూడా పెరగ నున్నాయి. ఒక్కో బాటిల్‌పై 80 నుంచి వందవరకు పెంచుతారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. లిక్కర్ తయారీ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మద్యం ధరలను పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం. ముడి సరుకుల ధరలు, రవాణా ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో మద్యం ధరలను కూడా పెంచాలని లిక్కర్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈమేరకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు పెంచడం ద్వారా ఉచిత పథకాలకు ఢోకా లేకుండా చూసుకుంటున్నారు. అలాగే భూములను కూడా ఎక్కడిక్కడ తెగనమ్ముతున్నారు. ఇదిలావుంటే ఈసారి భూముల విలువలు పెరుగుతాయనే అనుమానంతో ఆస్తుల క్రయ, విక్రయ దారులు గురువారం వరకు పెద్ద మొత్తంలో స్లాట్లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా, భూముల మార్కెట్ విలువలు రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రాగానే రిజిస్ట్రేషన్లు తక్కువ సంఖ్యలో అయ్యాయి. ప్రతి జిల్లాలో సగటున 50శాతం వరకు భూ విలువలు పెరగ్గా, కమర్షియల్ ప్రాంతాల్లో భారీగా పెంచారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు పెద్దగా పెంపు లేదని చెబుతున్నా, ప్రాంతాల వారీగా పెరిగిన మార్కెట్ విలువలను చూస్తుంటే రిజిస్ట్రేషన్ల భారం అధికంగానే ఉంది. భూముల ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలతో పాటు అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న చోట మార్కెట్ విలువలను 50శాతం మేర పెంచారు. గ్రావి□ణ, పట్టణాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి శా①స్తీయంగా మార్కెట్ విలువలను సవరించామని అధికారులు చెబుతున్నా, ఆస్తుల క్రయ విక్రయదారులకు భారీగానే భారం మోపారని తెలుస్తోంది. ధరలు పెరుగుతాయని ముందస్తు సమాచారం తోనే పాత ధరలకే సబ్ రిజి①స్టార్ కార్యాలయాల్లో పలువురు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. భూముల విలువలు సవరణతో మార్కెట్ విలువ ప్రకారం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్లు భారం కానున్నాయి. వాస్తవానికి ఏటా కొంత మేరకు మార్కెట్ విలువలను సవరించాల్సిన ప్రభుత్వం ఏకంగా ఒకేసారి పెంచడంతో ఆస్తుల క్రయవిక్రయదారులపై భారం పెరిగింది. ప్రజలపై భారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానాను నింపేలా మాత్రమే అధికారులు కసరత్తు చేశారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అధికారులు గతంలో ఉన్న మార్కెట్ విలువలను రెట్టింపు చేశారని, ఇది శా①స్తీయంగా లేదని పలువురు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల విలువను సైతం భారీగా పెంచడంతో ఆస్తుల కొనుగోలు దారులు ఆందోళనకు గురవుతున్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో 100శాతం మేరకు మార్కెట్ విలువలను పెంచారు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో, రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్న చోట స్వల్పంగా పెంచినా, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరేలా మార్కెట్ విలువను పెంపుదల చేశారు. మార్కెట్ విలువలు పెరగడంతో స్టాంపు డ్యూటీ, ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల భారం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధికంగానే ఉండనుంది.

# భూదందాలో కాంగ్రెస్ పెద్దలు

**ప్రభుత్వ భూములను దోచిపెడుతున్న రేవంత్ సర్కార్**

**సీఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులకు అప్పగింత**

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు**




**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు విడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆరఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోం దన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేవి□ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

## రష్యాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన


**యాండెక్స్ ప్రతినిధులతో సమావేశం**




**మాస్కో, జూన్6:** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రముఖ టెక్ సంస్థ యాండెక్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అమరావతి, విశాఖపట్నంలో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల అమలుపై కీలక చర్చలు జరిగాయి. ప్రిడిక్టివ్ ట్రాన్సిట్ షెడ్యూలింగ్, పబ్లిక్ సేఫ్టీ అనలిటిక్స్, ఎఐ ఆధారిత ట్రాఫిక్ మానిటరింగ్ సిస్టమ్స్‌ను రెండు నగరాల్లో ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించినట్లు సమాచారం. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ప్రత్యేకంగా చర్చలు జరిగాయి. లాస్ట్ మైల్ రవాణా ఖర్చులను తగ్గించే మార్గాలపై కూడా లోకేష్ సూచనలు చేశారు. అలాగే క్విక్ కామర్స్, డెలివరీ ఫ్లీట్లలో ఆటోనమస్ వెహికల్స్ వినియోగంపై యాండెక్స్ బృందంతో చర్చించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న ఎఐ డేటా సెంటర్‌కు సాంకేతిక భాగస్వామ్యం, అలాగే హై`పెర్ఫార్మెన్స్ క్లౌడ్ ఫ్రేమ్‌వర్క్‌ల వినియోగంపై కూడా సమావేశంలో చర్చలు జరిగినట్లు తెలిసింది. స్థానిక పరిపాలనలో ఃఎఐ మోడల్స్ వినియోగంపై సమావేశంలో చర్చలు జరిపారు. రష్యాలోని స్బేర్ సిటీలో యాండెక్స్ ఉన్నతస్థాయి బృందంతో కూడా మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఐదవ రోజు పలు కీలక సంస్థలతో ఆయన వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## నార్సింగ్ స్టేషన్‌కు బొల్లా బ్రహ్మనాయుడు

**కాంచీపురం నుంచి తరలించిన పోలీసులు**



**హైదరాబాద్, జూన్6(క్విక్ టుడే న్యూస్):** గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో వైసిపి నేతలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. పరారీలో ఉన్న ఆయన్ను తమిళనాడులోని కాంచీపురం నుంచి నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంచీపురం నుంచి రోడ్డు మార్గం గుండా నార్సింగికి పోలీసులు తీసుకొస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌లో స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన తర్వాత బ్రాహ్మనాయుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. భూకబ్జా కేసులో ఇప్పటి వరకు ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రాహ్మనాయుడి అరెస్ట్‌తో ఆ సంఖ్య ఆరుకు చేరింది. మాజీ ఎమ్మెల్యేను నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారన్న సమాచారంతో పీఎస్ వద్దకు పెద్ద సంఖ్యలో వినుకొండ వైసీపీ కార్యకర్తలు చేరుకున్నారు. శుక్రవారమే బ్రహ్మనాయుడిని కాంచీపురంలో అరెస్ట్ చేసిన పోలీసులు.. అక్కడ స్థానికంగా ఉన్న కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం నార్సింగి పీఎస్‌కు తరలించారు. గండిపేటలోని సర్వేనెంబర్ 18లో సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో తొమ్మిది ఎకరాలకు పైగా కాజేసేందుకు నిమ్మల కుటుంబసభ్యులు కుట్రపన్నారు. అందుకోసం నకిలీ జీవోలు, నకిలీ పత్రాలను సృష్టించడంలో మధ్యవర్తి రాధాకృష్ణకు బ్రహ్మనాయుడు సహకరించారని ఆరోపణలు ఉన్నాయి.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం జూన్ 07, 2026
quicktodaynews.com


## ప్రజల సమస్యలే లక్ష్యంగా నార్కెట్పల్లి పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటన



**నార్కట్పల్లి, జూన్ 6(క్విక్ టుడే న్యూస్ ):**
నార్కట్పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. శనివారం రోజున నార్కెట్పల్లి పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం వివిధ ప్రాంతాలను పరిశీలించి ప్రజల నుంచి వినతుల స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది . ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ అభివృద్ధి పథంలో నార్కెట్పల్లి ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు అధికారులు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, పట్టణపుర ప్రముఖులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## చింత రామలింగయ్య దశదినకర్మలో పాల్గొన్న

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ





**నార్కెట్పల్లి, జూన్ 6(క్విక్ టుడే న్యూస్ ):**
నార్కట్పల్లి మండలంలోని తొండల వాయి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మీడియా విభాగంలో పనిచేస్తున్న చింత సైదులు తండ్రి చింత రామలింగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈరోజు ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎనుముల అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చెక్ పవర్ తీసేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి


**తొర్రూరు, జూన్ 06(క్విక్ టుడే న్యూస్):**
ఉప సర్పంచ్ ల చెక్ పవర్ ను తీసేసే ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీకొండ సుధాకర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉప సర్పంచ్ ల చెక్ పవర్ తీసేస్తున్నట్లు వస్తున్న ప్రచారాన్ని వెంటనే ఖండించాలని, ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం ప్రకటించాలని కోరారు. భవిష్యత్తులో ఉప సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం ఉప సర్పంచ్ లు అందరు ఐక్యంగా ఉండాలని అన్నారు. ఐక్య పోరాటాలతోనే మన హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. ప్రభుత్వం చెక్ పవర్ పై స్పందించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

**తొర్రూరు జూన్ 06(క్విక్ టుడే న్యూస్)**
పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 4, 5, 6, 7, 8వ వార్డులలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పలు వార్డులలో ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన సూచనలను నేరుగా ప్రజల నుంచే స్వీకరించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించే లక్ష్యంతో ఈ సభ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వార్డు కౌన్సిలర్లు చాపల బాపురెడ్డి, పెదరాని కళావతి సోమయ్య, పేర్ల జంపన్న, మాడుగుల భవాని లత, అల్లం శ్యామల, ఆరోగ్య, విద్యా, వైద్య శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు గడువు పొడగింపు, పరీక్షలు వాయిదా వేయాలి

### ఎంజీయూలో ని 4వ సెమిస్టర్పై విద్యార్థి సంఘాల వినతి



**నార్కట్పల్లి, జూన్ 6(క్విక్ టుడే న్యూస్ ):**
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, ఎం ఎస్ ఎఫ్, ఎస్ ఎస్ యు విద్యార్థి సంఘాల నాయకులు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒకటవ సెమిస్టర్ నుంచి మూడవ సెమిస్టర్ వరకు ఫీజు చెల్లించలేకపోయిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం బ్లాక్ లిస్టులో ఉన్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులకు మరో అవకాశం కల్పించి ప్రత్యేక గడువు ప్రకటించడం ద్వారా వారి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న నాలుగవ సెమిస్టర్ ఫీజు చెల్లింపు ప్రక్రియలో కూడా అనేకమంది విద్యార్థులు ఆర్థిక వ్యక్తిగత కారణాల వలన గడువులోగా ఫీజులు చెల్లించలేకపోతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ఫీజు చెల్లింపు గడువు కనీసం మరో వారం రోజులు పాటు పడిగించాలని డిమాండ్ చేశారు ఇదిలా ఉండగా త్వరలో నిర్వహించనున్న యుజిసి నెట్ పరీక్షల తేదీలు మరియు నాలుగవ సెమిస్టర్ పరీక్షల తేదీలు ఒకే సమయంలో వచ్చే అవకాశాలు ఉన్నాయని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. నెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో అవకాశాలు పొందెందుకు ఎంతో కష్టపడి సన్నద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో సెమిస్టర్ ఫీజు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులు రెండు పరీక్షలపై సమాన దృష్టి సారించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల యుజిసి నెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాలుగో సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ ను పున పరిశీలించి అవసరమైతే పరీక్షలను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్యా ప్రయోజనాలు ఉద్యోగ అవకాశాలు మరియు ఉన్నత విద్యా లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయ అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై స్పందించిన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఉపేందర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్రెమ్ రవికుమార్, పిడిఎస్యు నాయకులు హర్షవర్ధన్, ఎస్ ఎస్ యు నాయకులు సురేష్, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు సుధీర్ కుమార్ మరియు నగేష్ అఖిల్ శరత్ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# ఏనుగు సుదర్శన్ రెడ్డి సేవలు అభినందనీయం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్**

**ఘనంగా బీజేపీ మేడ్చల్ ఇన్-చార్జి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు:**

**రెండువేల మందికి లేబర్ కార్డుల పంపిణీ, రక్తదాన శిబిరం ఏర్పాటు**

**శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు**



**ఘట్కేసర్, జూన్ 06 (క్విక్ టుడే న్యూస్)**
మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆవుశాపూర్లోపి ఆయన స్వగృహంలో శనివారం ఘపంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సుదర్శన్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏనుగు సుదర్శన్ రెడ్డి కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, వైయస్సార్ ట్రస్ట్ ద్వారా నిరంతరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసేవలో ముందుండడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతూ, వారి గుండెల్లో సుదర్శన్ రెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలందించేలా ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. భారీ ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. సమాజంలో అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు గానూ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 2,000 మందికి లేబర్ కార్డుల పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, వారికి సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో సుమారు 2,000 మంది లబ్ధిదారులకు లేబర్ కార్డులను అందజేశారు ఈ వేడుకల్లో బిజెపి ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షల వర్షం కురిపించారు.



# నెల్లుట్ల గ్రామంలో విద్యుత్ అంతరాయం

### వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

**జనగామ, జూన్ 06 (క్విక్ టుడే న్యూస్):**
లింగాలఘపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో 3,4 వార్డ్ ల లో విద్యుత్ అంతరాయం ఏర్పడడం వలన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రతేక్య చర్య తీసుకోని విద్యుత్ ఏఈ తో మాట్లాడి పాత ట్రాన్స్ఫార్మర్ 63 కె.వి ఉన్న 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ మార్చినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, విద్యుత్ లైన్ మెన్ రంజిత్, విజయ్ కుమార్ గౌడ్, కాటర్ చంద్రం, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, జిల్లా కమిటీ మెంబర్ దామెర నాగరాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు గుర్రం బాలరాజు గౌడ్, జెగ్గం ఆనంద్, మారబోయిన ఉపలయ్య, శివారాత్రి వెంకటేష్, మాదారబోయిన రాజు, గొరిగే మల్లయ్య, ద్యావరా నరేష్, జిగురు ఉప్పలయ్య, యాదవ రెడ్డి, ఆకిటి అనిల్, తదితరులు పాల్గొన్నారు



## ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయాల పోస్టులకు దరఖాస్తులు



**మేడిపల్లి, జూన్6(క్విక్ టుడేన్యూస్):**
మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మంజూరైన ప్రీ-ప్రైమరీ విభాగాల కోసం ఇన్స్ట్రక్టర్, ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు శిశు విద్య లేదా ప్రైమరీ టీచింగ్లో అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆయా పోస్టుకు కనీస విద్యార్హతగా 7వ తరగతి ఉత్తీర్ణతను నిర్దేశించారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మాజీ సైనికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో పరిమితిలో సడలింపు వర్తిస్తుంది. దరఖాస్తుదారులు స్థానిక నివాసులై ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, అవసరమైన ధ్రువపత్రాల ప్రతులను జతచేసి, పీర్జాదిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జూన్ 8, 2026 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన స్థానిక అభ్యర్థులు వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

## రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మహా అన్నదాన కార్యక్రమం





**జనగామ, జూన్ 06 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ పట్టణానికి చెందిన నక్క గణేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగిందిజనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న గణేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గణేష్ కి అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తీక్,మహమ్మద్ అఫ్రోజ్,మహమ్మద్ యాకుబ్,నవీన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మేడలోంచి
### 7 గ్రాముల బంగారు గొలుసు చోరీ.... కేసు నమోదు




**కామారెడ్డి, జూన్ 06:-**
కిరాణా షాప్ ఎక్కడ అని అడిగే నెపంతో వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన కామారెడ్డి పట్టణంలోని పాత బస్ స్టాండ్లో జూన్ 1న జరిగినట్లు జూన్ 6న వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తెలిసింది. అడ్లూర్ గ్రామానికి చెందిన బాధితురాలు బంటు పోచవ్వ(70) జూన్ 1న కూరగాయలు కొనేందుకు కామారెడ్డికి వచ్చింది. కామారెడ్డి డైలీ మార్కెట్లో కూరగాయలు కొన్న తర్వాత సాయంత్రం 4:00 నుంచి 4:40 గంటల మధ్య గంజ్ స్కూల్ ముందు నుంచి కొఠారి గల్లీ గుండా కాలినడకన పాత బస్టాండ్ వైపు వెళ్తుండగా, అదే సమయంలో లేత గులాబీ రంగు చొక్కా ధరించిన గుర్తుతెలియని వ్యక్తి వెనుక నుంచి వచ్చి కిరాణా షాప్ ఎక్కడ ఉందని అడిగాడు. తెలియదని ఆమె చెప్పేలోపే హఠాత్తుగా మెడపై కొట్టి మెడలో ఉన్న బంగారు గుండ్ల తాడును లాక్కొని పారిపోయాడు. దోపిడీకి గురైన బంగారు ఆభరణం విలువ 14 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. ఆ నిందితుడిని చూస్తే గుర్తుపడతానని బాధితురాలు పోచవ్వ పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనగామ మున్సిపల్ పరిధిలో వార్డు సభలు

**జనగామ, జూన్ 06 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జనగామ మున్సిపాలిటీ పరిధిలోని శనివారం రోజున వార్డు నెం.7,8,9,10,11,12,13లలో వార్డు సభలను నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, వార్డు కౌన్సిలర్లు శ్రీమతి కమర్, చందుపట్ల మంజుల, గునిగంటి వెన్నెల, నీరటి రజిని, ఎనగందుల అనూష, వంగ ఉమ, పానుగంటి సువార్త, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.వార్డు సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, పచ్చదనం అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ చేరవేయడం మరియు ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.







# 12 మండల సమాఖ్యలకు బస్సుల కేటాయింపు

**ఈ నెల 9వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రిచే బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం**
**పరేడ్ గ్రౌండ్స్ కు సరైన సమయానికి చేరుకోవాలి**
**ప్రతి బస్ లో తాగునీరు, అరటిపళ్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**జనగామ, జూన్ 06 (క్విక్ టుడే న్యూస్):**
ఈ నెల 9వ తేదీన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రిచే మహిళా మండల సమాఖ్యలకు బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల తొమ్మిదో తేదీన హైదరాబాద్ పోలీస్ పరే గ్రౌండ్స్ లో జరిగే సభకు జిల్లా నుంచి మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సుల్లో సకాలంలో చేరే విధంగా చూడాలన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు.సమయానికి ఆహారం, తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి బస్సులో తప్పనిసరిగా తాగునీరు, అరటిపళ్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రతి మండల సమాఖ్య వద్ద బస్సులను అందుబాటులో పెట్టాలన్నారు. బస్సుల్లో ఏపీఎం, సీసీ, ఆశా, ఏఎన్ఎం, పోలీసులు తప్పనిసరిగా ఉండాలన్నారు.మధ్యాహ్నం 2 గంటల వరకు స్వయం సహాయక సంఘాల సభ్యులు పరేడ్ గ్రౌండ్ లో ఉండేలా చూడాలన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఇందుకోసం తగు బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.మహిళా సభ్యులు ప్రయాణ మార్గంలో జాగ్రత్తలు వహించాలని, ఇంటికి క్షేమంగా చేరుకోవాలన్నారు. రూట్ మ్యాప్ తప్పకుండా ఉండాలన్నారు. యూనిఫామ్ ను పాటించాలని, ప్రభుత్వం ఇచ్చిన చీరలనే ధరించాలన్నారు.అలాగే రైతు సేవా కేంద్రాల నిర్వహణ సరైన విధంగా చేయాలని మహిళా సంఘ సభ్యులకు సూచించారు.ఆర్థికంగా అభివృద్ధి చెంది, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 33,892 మంది విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యులు కుట్టిన ఏకరూప దుస్తులు సరిగా తగినదా? లేదా? అన్నది తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అవసరమైతే సవరణలు చేసి విద్యార్థులకు సరైన పరిమాణంలో ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎంఈఓ, ఏపీఎంలకు సమన్వయ సమావేశం నిర్వహించి, ప్రతి విద్యార్థికి సరైన ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, మండల సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## ఏవో సాయికిరణ్

**నాగిరెడ్డిపేట , జూన్ 6**
రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నాగిరెడ్డిపేట మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ తెలిపారు. ఆయన శనివారం అక్కంపల్లిలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు పొందినందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు 11అంకెలతో కూడిన యూనికోడ్ కేటాయించనున్నట్లు వెల్లడించారు.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా పొందిన ఐడినీ ప్రభుత్వ పథకాలు అయినటువంటి పీఎం కిసాన్ ప్రభుత్వ రాయితీలు,మరియు రైతు భరోసా,ఫెర్టిలైజర్ కొనుగోలుతో లింక్ చేసే అవకాశం ఉన్నది.కావున రైతులు అందరూ తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మీ సేవను సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకా గౌడ్,ఏవో సాయికిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ అభివృద్ధి పనులు ప్రారంభం



**నాగిరెడ్డిపేట , జూన్ 6**
నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ అభివృద్ధి పనులకు రూ.40 లక్షల నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయి. మండల రైతులు పలుమార్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును కలిసి పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు,చెట్లు,మట్టి దిబ్బల కారణంగా సాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని విన్నవించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రత్యేకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ పనుల ద్వారా నాగిరెడ్డిపేట మండలం నుండి యెల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామం వరకు సుమారు 58 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువలో ఉన్న పిచ్చి మొక్కలు,చెట్లు,మట్టి దిబ్బలు పూర్తిగా తొలగించనున్నారు.అంతేకాకుండా పోచారం ప్రాజెక్టు పరిధిలోని 78 డిస్ట్రిబ్యూటరీలను మరమ్మతులు చేసి సాగునీరు చివరి ఆయకట్టు భూముల వరకు చేరేలా చర్యలు చేపట్టనున్నారు.ఈ పనులు పూర్తయితే వేలాది ఎకరాల రైతాంగానికి ప్రయోజనం చేకూరడంతో పాటు,చివరి భూమి వరకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలకు సమృద్ధిగా నీరు అందనుంది.రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషికి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం జూన్ 07, 2026

quicktodaynews.com



## సీతలా తండా గ్రామంలో
# గ్రామ సభలో పాల్గొని

**రైతులకు వ్యవసాయ కార్యక్రమాలపై అవగాహన సదస్సు.**

**జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయచంద్ర**



**మహబూబాబాద్ జూన్ 6**

మహబూబాబాద్ మండలంలోని వేమునూరు గ్రామంలో శనివారం ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పంట వ్యర్థాలను పంట పొలాలలో కాల్చవద్దని దాని ద్వారా భూ సారం తగ్గి అధిక దిగుబడులు సాధించలేమని తెలిపారు. పంట మార్పిడితో రైతు కుటుంబాలలో మార్పు వస్తుందని కావున రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని రైతులను కోరారు. గ్రామాలలో అనుమతి లేని నకిలీ విత్తనాలను ఎవరైనా విక్రయించినట్లయితే వారి వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు. పచ్చి రొట్ట విత్తనాలను వ్యవసాయ శాఖ 50% రాయితీ పై అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని , దీనికోసం తమ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. పై అంశాలపై రైతులు పాటిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర కి ప్రమాణం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత సీతల తండా లో నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీడీవో రఘుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ మోహన్,గ్రామ సెక్రటరీ నవీన్, ఉపసర్పంచ్ తంగెళ్ళపల్లి ఉపేందర్, ఏఈఓ బి. పున్నమి, ఇతర అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం

**బడిబాటలో భాగంగా నూతన అడ్మిషను**

**పిల్లల్ని చేర్పించే బాధ్యత మీది**

**బోధనా బాధ్యత మాది**




**మహబూబాబాద్/కురవి జూన్ 6**

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం నాణ్యమైన విద్యను ప్రతి చిన్నారికి అందించాలనే లక్ష్యంతో కురవి మండలంలోని బలపాల గ్రామ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కురవి మండల అభివృద్ధి అధికారి వీరబాబు పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫాంలు మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వీరబాబు సమక్షంలో పాఠశాల ప్రీ-ప్రైమరీ విభాగంలో నూతన అడ్మిషన్లు పొందినట్లు ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉత్తమ విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదావత్ బిక్కు నాయక్, గ్రామ కార్యదర్శి విక్రమ్, వార్డు సభ్యులు పి. మోహన్ రావు, సి.హెచ్. మోహన్, ఎం. రమ, బి. రమ, గ్రామ ప్రముఖులు అంబటి వెంకటనారాయణ, బత్తుల రామకృష్ణ, గొంతేటి వెంకన్న శ్రీనివాస్, మానస, ఉపాధ్యాయులు వి. జ్యోతి, జి. వినోద్ కుమార్ పాల్గొన్నారు.పిల్లల్ని చేర్పించే బాధ్యత మీది -- బోధనా బాధ్యత మాది" అనే నినాదంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నట్లు ఉపాధ్యాయ బృందం తెలిపారు.ద

## లింగ సమానత్వం, సైబర్ నేరాలు
# మహిళా చట్టాలపై అవగాహన
## నిర్వహించిన షీ టీం

**మహబూబాబాద్ జూన్ 6**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ షీ టీం పట్టణ పరిధిలోని రెండు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. అవి ప్రభుత్వ మెడికల్ కళాశాల ,జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్,ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు విద్యార్థినులకు లింగ సమానత్వం భద్రతపై అవగాహన కల్పించారు.సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవంగా చూడాల్సిన అవసరాన్ని వివరించారు. సమ్మతి యొక్క చట్టపరమైన అర్థాన్ని సులభంగా తెలియజేసి, అనుమతి లేకుండా చేసే ఏ చర్య అయినా తప్పు అని స్పష్టం చేశారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లైంగిక వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్ వెంటపడడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే షీ టీం నెంబర్ 8712656935కు సమాచారం ఇవ్వాలని సూచించారు. టీనేజ్ వయసులో ఎదురయ్యే భావోద్వేగ సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. అవసరమైతే షీ టీం సహాయం పొందవచ్చని తెలిపారు.రోడ్డు భద్రతపై కూడా అవగాహన కల్పించి ప్రయాణ సమయంలో హెల్మెట్ వినియోగం మద్యం సేవించి వాహనం నడపకూడదని గంజాయి మాదకద్రవ్యాల దుష్పరిణామాలనువివరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 కు కాల్ చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎఎస్ఐ సుధాకర్ సిబ్బంది అరుణ పార్వతి ప్రియాంక హైమావతి పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ముందడుగు

## ఎంపీ ఈటల రాజేందర్ హామీ






**హైదరాబాద్, జూన్ 6:-**


)మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తామని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఒక సమావేశానికి మాజీ ఆర్థిక శాఖ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ముదిరాజ్ మత్స్యకార ప్రతినిధులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకార ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ మత్స్యకారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా హైకోర్టు నియమించిన ఫైమన్ కమిటీ సిఫార్సుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వాల మంజూరు, నూతన సహకార సంఘాల ఏర్పాటు వంటి అంశాల్లో ఎదురవుతున్న అవరోధాలను వివరించారు. కొందరు ప్రజాప్రతినిధులు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన మత్స్యకారుల వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అర్హులైన మత్స్యకారులకు సహకార సంఘాల్లో నూతన సభ్యత్వాలు ఇవ్వడం, కొత్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశాలు ప్రజాప్రతినిధులు, అధికారుల స్థాయిలో అందడం లేదని వివరించారు. అలాగే చేపల పెంపకం, చెరువుల నిర్వహణ, సహకార సంఘాల బలోపేతం, ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉన్న సమస్యలు, నిధుల కొరత వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. మత్స్యకారుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌తో ఫోన్‌లో మాట్లాడడం సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకువచ్చింది. రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలపై మత్స్యశాఖ ఉన్నతాధికారులు, ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొనే ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. దీనిపై మంత్రి శ్రీహరి ముదిరాజ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని హామీ ఇవ్వడం మత్స్యకారుల్లో ఆశలు రేకెత్తించింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న మత్స్య, పశుసంవర్ధక రంగ అభివృద్ధి పథకాల ప్రయోజనాలు గ్రామీణ స్థాయి మత్స్యకారులకు చేరేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరాన్ని ఎంపీ ఈటల రాజేందర్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, మత్స్యశాఖ అధికారులు, ముదిరాజ్ ప్రతినిధుల మధ్య సమన్వయం పెరిగితే అవసరమైన నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు కేంద్ర స్థాయిలో తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాజకీయ, సామాజిక ప్రాధాన్యతతెలంగాణలో గణనీయమైన జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గం గత కొంతకాలంగా తమ ఉపాధి హక్కులు, మత్స్య వనరుల నిర్వహణ, సహకార సంఘాల వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలుపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అలాంటి సమయంలో వారి సమస్యలు నేరుగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ దృష్టికి చేరడం, వాటిపై తక్షణ స్పందన రావడం ఒక సానుకూల పరిణామంగా చెప్పవచ్చు. ముందున్న సవాలుఅయితే సమావేశాలు, హామీలు మాత్రమే కాకుండా వాటి అమలే అసలైన పరీక్ష. ప్రతిపాదిత సమీక్షా సమావేశం త్వరితగతిన నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తేనే ముదిరాజ్ మత్స్యకార కుటుంబాలకు నిజమైన ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వ పథకాల సమాచారం గ్రామీణ స్థాయికి చేరడం, అర్హులైన లబ్ధిదారులకు నిధులు అందించడం, ఆధునిక మత్స్య సాంకేతికతను పరిచయం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి అవసరం.కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు పెద్ది సైదులు ముదిరాజ్, పిడుగు వెంకన్న ముదిరాజ్, సూరబోయిన రవి ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**నిజామాబాద్, జూన్ 06:-**

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ఈ నెల 21న జరుగనున్న నీట్ (యూజీ)-2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు. గతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో, ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల




పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీ.ఎస్ సమీక్ష జరిపారు. నిజామాబాద్ తదితర జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని, మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ అద్దె బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని, అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్ త్వరగా కుట్టించి ఇచ్చేలా చూడాలని సూచించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ నెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ సాయన్న, డీఎవో వీరస్వామి, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, నీట్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు

**తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల**

**ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి -- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి**

**హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**నిజామాబాద్, జూన్ 06:**

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. కాగా, వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్, నిజామాబాద్ పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి, బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు, ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు.

గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏసీపీ శ్రీనివాస్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రశాంత్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

QUICK TODAY

quicktodaynews.com


ఆదివారం 7 జూన్ 2026





## కాక్‌టెయిల్-2 లో నటించడానికి భయపడ్డా: రష్మిక

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అల రించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపిం చనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.



## 200 కోట్ల క్లబ్‌కు చేరువగా పెద్ది

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా విడుదలైన తొలి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు కలెక్షన్ల పరంగా కూడా తన సత్తా చాటుతోంది. వర్కింగ్ డేస్‌లో విడుదలైనప్పటికీ 'పెద్ది' సాధిస్తున్న వసూళ్లు ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద భారీ ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించడం విశేషంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైన 'పెద్ది' మొదటి రోజే రూ.130 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లోనే అతిపెద్ద ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలిచింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశం, ఓవర్సీస్ మార్కెట్లలో కూడా సినిమాకు మంచి ఆదరణ లభించింది. ప్రత్యేకంగా నార్త్ అమెరికా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాల్లో 'పెద్ది' ప్రీమియర్ షోలు మరియు తొలి రోజు వసూళ్లు అద్భుతంగా నమోదయ్యాయి. దీంతో సినిమా మొదటి రోజే బ్లాక్‌బస్టర్ దిశగా అడుగులు వేసింది. సాధారణంగా భారీ సినిమాలకు మొదటి రోజు తర్వాత వసూళ్లు కొంత తగ్గడం సహజం. అయితే 'పెద్ది' విషయంలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. రెండో రోజు కూడా ప్రపంచవ్యాప్తంగా మరో రూ.50 కోట్ల గ్రాస్‌ను ఈ చిత్రం రాబట్టినట్లు చిత్ర యOనిట్ అధికారికంగా ప్రకటించింది. దీంతో కేవలం రెండు రోజుల్లోనే సినిమా మొత్తం రూ.181.8 కోట్ల గ్రాస్ వసూళ్లను అందుకుని మరో అరుదైన మైలురాయిని చేరుకుంది.

## జూలై నుంచి కల్కి-2 రెగ్యులర్ షూటింగ్

ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిర గరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగు తున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.




## విమర్శలు కూడా సృజనాత్మకతగానే చూడాలి

**నటి అనసూయా భరద్వాజ్**

సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణ యించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదా యకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తు న్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనా త్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ విOడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే సృజనాత్మకతపై దాడి చేయడం కాదు, అది సమాజంలో అవగాహన పెంచడం మాత్రమే' అని అనసూయ వివరించారు.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com